# మనం
# కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల-పెద్దపల్లి-అసిఫాబాద్-మంచిర్యాల

బుధవారం | 4 | ఫిబ్రవరి | 2026 | పేజీలు 9 || www.manamepaper.com


## జమ్మికుంట పురవీధులలో స్వామి వారి ఊరేగింపు

2లో..






## బిఆర్ఎస్ అభ్యర్థులను బెదిరిస్తూ నామినేషన్లు విత్ డ్రాలు చేయిస్తున్నారు

02

-పోలీసు స్టేషన్ లకు పిలిపించి బిఆర్ఎస్ అభ్యర్థులకు బెదిరింపులా

-రామగుండం లో ఎగిరేది గులాబీ జెండానే

-రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



# సుల్తానాబాద్ పట్టణ అభివృద్ధియే లక్ష్యం

■ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి ■ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

సుల్తానాబాద్ ఫిబ్రవరి 03 (మనం న్యూస్) : కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు తో పాటు సుల్తానాబాద్ మున్సిపల్ ను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సుల్తానాబాద్ పట్టణంలోని 2వ, 3వ వార్డులలో ఆయన మంగళవారం సాయంత్రం ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. అనంతరం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో మాట్లాడుతూ, సుల్తానాబాద్ పట్టణం నిరంతర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అన్నారు. ఇప్పటికే సుల్తానాబాద్ పట్టణాన్ని 2 సంవత్సరాల కాలంలో 20 కోట్లతో అభివృద్ధి చేశామని, మరిన్ని అభివృద్ధి పనులకు రూ .15 కోట్లు టెండర్లు పిలిచి పనులు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. పెద్ద చెరువును 8 కోట్ల 50 లక్షలతో మినీ ట్యాంక్ బండ్ గా ఏర్పాటు చేస్తామని, ఐబి పాత భవనాన్ని కూల్చివేసి 4కోట్లతో నూతన గెస్ట్ హౌస్ భవనాన్ని నిర్మాణం చేస్తామని, కొత్త మున్సిపల్ ఆఫీస్ భవనాన్ని నిర్మిస్తామని ప్రకటించారు. తెలంగాణ చౌరస్తా నుండి గట్టపల్లి క్రాసింగ్ వరకు 7 కోట్ల 50 లక్షలు తో సెంట్రల్ లైటింగ్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.

- మిగతా 2లో..

# హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలపై గులాబి జెండా ఎగరేస్తాం

2

- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



## నామినేషన్ల ఉపసంహరణ పకడ్బందీగా చేపట్టాలి

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా నామినేషన్ల ఉపసంహరణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రంలో నిర్వహించిన నామినేషన్ల ఉపసంహరణ, అభ్యర్థుల తుది జాబితా తయారీ ప్రక్రియను మున్సిపల్ కమిషనర్ సంపత్ తో కలిసి పరిశీలించారు.

2లో..



# సుల్తానాబాద్ పట్టణ అభివృద్ధియే లక్ష్యంగా పనిచేస్తున్నాం

మొదటి పేజీ తరువాయి

సుల్తానాబాద్ పట్టణంలో దాదాపు 220 కి పైగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి నిరుపేదలను ఆదుకున్నామని తెలిపారు. గత బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యమన్నారు. ప్రజలు తమ పనితీరును, అభివృద్ధి పనులను చూసి ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి మున్సిపాలిటీలో 34 వార్డుల బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలి




బెల్లంపల్లి, ఫిబ్రవరి 3, (మనం న్యూస్ ) బెల్లంపల్లి మున్సిపాలిటీ 34 వార్డుల బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు పని చేయాలని మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ పార్టీ ఇన్చార్జులు నగేష్ ముదిరాజ్, రవీందర్ రెడ్డిలు తెలిపారు. మంగళవారం 34 వార్డుల అభ్యర్థులు, బిఆర్ఎస్ నాయకులతో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. ఈ క్షణం నుండి ఎన్నికలు అయిపోయే వరకు అభ్యర్థులు అందరూ వారి వార్డులలో ప్రతి గడప గడప వెళ్లి బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బెల్లంపల్లి మున్సిపాలిలో జరిగిన అభివృద్ధి, అమలైన సంక్షేమ పథకాలను, కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీల వాకి కార్డును ధరించి అనుక్షణం ప్రజలతో మమేకమై ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూనెటి సత్యనారాయణ, మున్సిపల్ ఎన్నికల సమన్వయ కమిటీ చైర్మన్ సుందర్ రావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సుదర్శన్, పట్టణ యూత్ అధ్యక్షుడు అరుణ్ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట పురవీధులలో స్వామివారి ఊరేగింపు

జమ్మికుంట, ఫిబ్రవరి 3 (మనం న్యూస్):శ్రీ అన్నపూర్ణ విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి (బొమ్మలగుడి) సప్తశతి వార్షికోత్సవం లో భాగంగా మంగళవారం జమ్మికుంట పురవీధుల మీదుగా స్వామివార్లను చిన్న రథంలో అంగరంగ వైభవంగా ఊరేగించారు. అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో భవాని భజన మండలి, శివకేశవ కోలాట బృందం మహిళాల కోలాట నృత్యాలతో స్వామివారి ఊరేగింపు ఆద్యాంతం కన్నుల పండుగగా సాగింది. పట్టణ భక్తులందరూ స్వామివారికి మంగళహారతులతో నీరాజనం పలికారు. ఆలయ ప్రధాన అర్చకులు మండలేముల వేణుగోపాల్ శర్మ రథం దగ్గర వచ్చిన భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. రథోత్సవం అనంతరం శివాలయంలో నాగవల్లి కార్యక్రమం ఆలయ అర్చకులు వేణుగోపాల శర్మ ఆధ్వర్యంలో వైభవోపేతంగా నిర్వహించారు. ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్ స్వామి వారి రథం ముందు మహిళలతో కలిసి కోలాటం ఆడడం పలువురిని ఆకట్టుకుంది.



# నామినేషన్ల ఉపసంహరణ పకడ్బందీగా చేపట్టాలి

బెల్లంపల్లి,ఫిబ్రవరి 3,(మనం న్యూస్) : 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా నామినేషన్ల ఉపసంహరణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రంలో నిర్వహించిన నామినేషన్ల ఉపసంహరణ, అభ్యర్థుల తుది జాబితా తయారీ ప్రక్రియను మున్సిపల్ కమిషనర్ సంపత్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 34 వార్డులకు సంబంధించి ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ల ఉపసంహరణ పకడ్బందీగా చేపట్టాలని, నిర్దేశిత సమయంలోగా ప్రక్రియ పూర్తి చేసి నిబంధనల ప్రకారం పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా ప్రకటించాలని అధికారులకు సూచించారు. నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా ఉండేందుకు ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం సి సి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల ప్రక్రియ పూర్తిగా వీడియోగ్రఫీ చేయడం జరిగిందని తెలిపారు. ఫిబ్రవరి 11వ తేదీన పోలింగ్, 12వ తేదీన రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే), 13వ ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టి గెలుపొందిన అభ్యర్థుల ప్రకటన జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నం.08736-250501 ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల సంబంధించిన సమాచారం, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన పై ఫిర్యాదుల కొరకు సంప్రదించవచ్చని తెలిపారు. అనంతరం బెల్లంపల్లి పట్టణంలోని బజార్ ఏరియాలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పంపిణీ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. బెల్లంపల్లి పట్టణంలోని రామ్ నగర్ ప్రాంతంలో నిర్మిస్తున్న మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం భవన నిర్మాణ పనులను సందర్శించి వంటశాల, ఇతర పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని తెలిపారు. తదనంతరం కాసిపేట మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలో కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పాఠశాలలు విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించి మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలకు మంజూరైన భోజనశాలను త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని రేగులగూడ గ్రామంలో గల గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను సందర్శించి పాఠశాలకు మంజూరైన అదనపు గదుల నిర్మాణ ప్రక్రియను పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలపై గులాబి జెండా ఎగరేస్తాం

హుజురాబాద్, ఫిబ్రవరి 3 (మనం న్యూస్):మున్సిపల్ ఎన్నికల్లో హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలపై గులాబీ జెండా ఎగరేస్తామని, ప్రజలు బి ఆర్ ఎస్ పార్టీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలలో పోటీ చేస్తున్న అభ్యర్థులకు మంగళవారం ఎమ్మెల్యే పార్టీ బీ ఫారాలను అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీల పరిధిలో కోట్లాది రూపాయలతో గత పదేళ్లలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసిందని గుర్తు చేసారు. నాటి రెండు మేజర్ గ్రామపంచాయతీలు నగరపంచాయతీలుగా, మున్సిపాలిటీలుగా చేసిన ఘనత బి ఆర్ ఎస్ ప్రభుత్వానిదేనని అన్నారు. రెండు పట్టణాల్లో మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేసి మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నీళ్లిచ్చామని అన్నారు. సిసిరోడ్లు, డ్రైనేజీలు, పార్కులు, స్మశాన వాటికలు వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు తమ ప్రభుత్వం నిర్వహించిందని, మున్సిపల్ కాంప్లెక్సులను, మున్సిపల్ కార్యాలయాల భవనాలను తమ ప్రభుత్వమే నిర్మించిందని గుర్తు చేసారు.

## కాంగ్రెస్ చేసిందేమి లేదు

రాష్ట్రంలో రెండేళ్ల క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మున్సిపాలిటీల అభివృద్ధికి చేసిందేమి లేదని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి విమర్శించారు. నాటి బి ఆర్ ఎస్ అభివృద్దే తప్ప హుజురాబాద్లో, జమ్మికుంటలో ఒక్క సిసి రోడ్డయినా నిర్మించారా..? అని అయన ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా అమలు కాలేదని, హుజురాబాద్ నియోజకవర్గంలో బి ఆర్ ఎస్ బలంగా ఉందని, 60కి 60స్థానాలను గెలిచే అవకాశం ఉంది అని రెండు మున్సిపాలిటీలు గెలుచుకుంటామని అయన ధీమా వ్యక్తం చేసారు. కొన్ని చోట్ల కాంగ్రెస్, బి జె పీ పార్టీలకు అభ్యర్థులు కూడా కరువయ్యారని, ప్రజలంతా మళ్ళీ కేసీఆర్ వైపు బి ఆర్ ఎస్ వైపు చూస్తున్నారని అన్నారు. ప్రజలు బి ఆర్ ఎస్ పార్టీ కారు గుర్తుపై పోటీ చేస్తున్న అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని అయన కోరారు. తమ అభ్యర్థులంతా ప్రజలతో మమేకమై పనిచేస్తారని, ప్రజా సమస్యల పరిష్కారంకోసం కృషి చేస్తారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని మున్సిపల్ ఎన్నికల్లో ఆ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించాలని, తగిన గుణపాఠం చెప్పాలని అయన పిలుపునిచ్చారు.

# బిఆర్ఎస్ అభ్యర్థులను బెదిరిస్తూ నామినేషన్లు విత్ డ్రాలు చేయిస్తున్నారు

గోదావరిఖని, ఫిబ్రవరి 03 (మనం న్యూస్):రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆగడాలకు ప్రజలు అడ్డుకట్ట వేయాలని అన్నారు రామగుండం మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్. ఈ మేరకు గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడారు. బిఆర్ఎస్ అభ్యర్థులను బెదిరిస్తూ నామినేషన్లు విత్ డ్రాలు చేయాలని భయపెడుతున్నరన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఇతర పార్టీల అభ్యర్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, నియోజకవర్గంలో పోలీసులు కాంగ్రెస్ పార్టీకి సేవకులుగా మారిపోయారని,రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో నియంత పాలన సాగుతోందని ధ్వజమెత్తారు. పోలీసులు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను పోలీస్ స్టేషన్ లకు పిలిపించి కేసులు పెడతామని భయపెట్టే సంస్కృతి ఎక్కడైనా ఉందా అని ప్రశ్నించారు. రామగుండం కార్పొరేషన్ పరిధిలో ఉన్న ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పి బిఆర్ఎస్ పార్టీకి పట్టం కడతారన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో మాజీ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, నాయకులు గోపు అయులయ్య యాదవ్, నడిపెల్లి మురళీధర్ రావు, నారాయణదాసు మారుతి, చల్లా రవీందర్ రెడ్డి, దుర్గా రావు, చెలకలపల్లి శ్రీనివాస్, పిల్లి రమేష్, బుర్ర శంకర్ గౌడ్, బుర్రి వెంకటేష్, ఆవునూరి వెంకటేష్, బచ్చాల రాములు తదితరులు పాల్గొన్నారు.

## మంథని అభివృద్ధికి మీ గెలుపే పునాది

**-మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



మంథని,ఫిబ్రవరి03 (మనం న్యూస్) మంథని అభివృద్ధికి మీ గెలుపే పునాది కావాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ బీఆరెస్ కౌన్సిలర్ అభ్యర్థులనుద్దేశించి కోరారు.మంగళవారం రాజగృహలో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల సన్నాహాక సమావేశంలో ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో ప్రజలు అనేక రకాలుగా దగా పడ్డారని,మార్పు పేరుతో రాష్ట్రాన్ని అదోగతి పాలుచేశారనీ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.స్థానిక ఎమ్మెల్యే మంత్రిగా ఉన్నా మున్సిపాలిటీ అభివృద్ధిని రెండేళ్ల కాలంగా నిర్లక్ష్యం వహిస్తూ శిలాఫలకాలకే పరిమితమాయ్యాడని విమర్శించారు. మంథని మున్సిపల్ ను అధికారంలోకి వచ్చాక చెరబట్టడమే కాకుండా గతంలో తమను గెలిపిస్తే చేస్తామని ప్రకటించిన ఏ ఒక్క పనీపూర్తిచేయలేకపోయారనీ ఆరోపించారు. మంథని మున్సిపల్ పీఠంపై బీఆరెస్ జెండా ఎగిరితేనే అభివృద్ధి సాధ్యమని మంథని ప్రజలువిశ్వసిస్తున్నారని ఆ విశ్వాసాన్ని ఓటుగా మార్చుకుని అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. బుధవారం గాంధీ చౌక్ లో ఏర్పాటు చేసే సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ,13 వార్డుల అభ్యర్థులతో పాటు ఆయా వార్డుల ఇంచార్జులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## వెంకటాపూర్‌లో అభివృద్ధి పనులు ప్రారంభం



కాసిపేట, ఫిబ్రవరి 3(మనంన్యూస్)కాసిపేట మండలం వేంకటాపూర్ గ్రామ పంచాయతి కేంద్రంలో మంగళవారం అభివృద్ధి పనులను స్థానిక సర్పంచ్ పెంద్రం శంకర్,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి రత్నం ప్రదీప్ లు టెంకాయలు కొట్టి ప్రారంభించారు. ఈ సందరభంగా వారు మాట్లాడుతూ, ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ, 20 లక్షలతో నూతన గ్రామ పంచాయతి భవనం, రూ, 10 లక్షలతో ఐకేపీ నూతన భవనం నిర్మాణాలు చేపట్టనున్నట్టు తెలియచేశారు. నిర్మాణాలతో ఇన్ని రోజులు పంచాయతి పాలకవర్గం, ప్రజలు పడిన ఇబ్బందులు తొలగిపోనున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ రౌతు సత్తయ్య, ఉప సర్పంచ్ రొడ్డ ప్రసన్న, నాయకులు రాజమౌలి, మైదం రమేష్, ఆల్క రాజు, వార్డు సభ్యులు, నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మోసపూరిత పార్టీ

**-మాజీ మున్సిపల్ చైర్మన్ భరత్వాజ్ శంకర్‌సింగ్**



బెల్లంపల్లి, ఫిబ్రవరి 3, (మనం న్యూస్) కాంగ్రెస్ పార్టీ మోసపూరితమైన పార్టీ అని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ భరద్వాజ్ శంకర్ సింగ్ అన్నారు . మంగళవారం తనకు 30వ వార్డ్ నుండి బీఫామ్ ఇచ్చి మున్సిపాలిటీకి పంపించి, తరువాత మరొకరికి కేటాయించడం జరిగిందని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసపూరితమైన పార్టీ అని తెలుసని 30 వ వార్డులో గెలిచి వస్తానని, నా వాడే కాకుండా మరో మూడు వార్డులు కూడా గెలిపించి తీరుతానని శబదం చేశారు.

# సింగరేణిలో తగ్గిన బొగ్గు ఉత్పత్తి

**- పది మాసాల్లో గత ఏడాది కంటే తక్కువ**

**-ఇక మిగిలింది రెండు మాసాలు**

**-లక్ష్య సాధన కై యాజమాన్యం చర్యలు**

కాసిపేట, ఫిబ్రవరి 3(మనంన్యూస్)సింగరేణి యాజమాన్యం ఈ పది మాసాల లో జరిగిన ఉత్పత్తి, గత ఏడాది సాధించిన బొగ్గు ఉత్పత్తి ని బేరీజు వేస్తే, గతం కంటే తక్కువ బొగ్గు వెలికితీసి వెనుకపడడం యాజమాన్యాన్ని, కార్మికులను ఆందోళనలకు గురించేస్తున్నది. ఈ గడ్డు పరిస్థితి అదిగమించెందుకు అధికారులు చర్యలు చేపడుతున్నట్టు కార్మికుల్లో చర్చ జరుగుతున్నది. 2025-26 ఉత్పత్తి ఏడాదికి కంపెనీ యాజమాన్యం 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాలనే లక్షంగా పెట్టుకుంది. అయితే గత ఏడాది ఏప్రిల్ నుండి ఈ జనవరి మాసం చివరికి 48.93 మి ట బొగ్గు ఉ త్పత్తిని తీసినట్టు సమాచారం. అయితే 2024 ఏప్రిల్ నుండి జనవరి 2025 కాలానికి 53.73 మి ట బొగ్గు వెలికి తీయడం గమనార్హం. పోయిన కాలానికంటే ఈ ఏడాది తక్కువ బొగ్గు ఉత్పత్తి తీయడం, యాజమాన్యాన్ని కొంత ఆందోళనకు గురించేసే విషయంగా పలువురు అభివర్ణిస్తున్నారు. ఏప్రిల్ నుండి జనవరి నెలల కాలానికి 58.47 మె ట బొగ్గు ఉత్పత్తి తీయాల్సింది, కేవలం 48.93 మె ట లు అంటే 84 శాతం గా వుంది. పరిస్థితి ఇలాగే కొనసాగితే నిర్దేశించుకున్న లక్ష్యం సాధ్యం కష్టమే అంటున్నారు కార్మికులు.

**ఈ ఏడాది ప్రకటించని ప్రోత్సాహ బహుమతి**

ఏటా జనవరి నుండి మార్చి వరకు ఉత్పత్తి మాసాలుగా యాజమాన్యం పరిగణించి, కార్మికులకు నగదు ప్రోత్సాహక బహుమతులను ప్రకటించడం ఆనవాయితీ గా వస్తున్నది. అయితే ఈ ఏడాది అలాంటిదేమి లేక పోవడం, అంతే కాకుండా వీకెండ్ సెలవు దినాల్లో ప్లేడే లు నడిపించే సంప్రదాయం ఉండేదని, వాటిని అమలు చేయక పోవడం కొంత నిరాశకు గురించేశాయని, ఉత్పత్తి లోటు కు అవి సైతం కారణాలుగా అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మరో వైపు కార్పొరేట్ స్థాయి లో డైరెక్టర్ లు బదిలీ, నియామకాలు, పూర్తి స్థాయి లో ఖాళీల భర్తీ చేయక, పరిపాలన,క్షేత్రస్థాయి లో అధికారులు, కార్మికులను చైతన్యులను చేయడం లో వైపల్యం ఇలా పలు అంశాలు బొగ్గు ఉత్పత్తి పై ప్రభావం చూపాయని కార్మికులు అంటున్నారు. యిదే సందర్భంలో ఫిబ్రవరి, మార్చ్ ఈ రెండు మాసాలున్న సమయం లో వార్షిక బొగ్గు ఉత్పత్తి 70 మి ట ల లక్ష్యం సాధించేందుకు అధికారులు చర్యలు తీసుకొంటరానే విశ్వాసంతో మెజార్టీ కార్మికులు వున్నారు.

## సర్పంచులు కార్యదర్శులు విజయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎంపీడీవో

భీమిని ఫిబ్రవరి 3 మనం న్యూస్ మండల ప్రజాపరిషత్ కార్యాలయం మంగళవారం ఎంపీడీవో గంగా మోహన్ సర్పంచులు మరియు పంచాయతీ కార్యదర్శులు ,ఈజిఎస్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి డిఆర్డిఏ కార్యాలయంలో పనిచేస్తున్న పెన్షన్స్ ఏపీవో అన్నాజీ హాజరయ్యారూ సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన ఎస్ హెచ్ జి భవనాలు, అంగన్వాడి భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు, స్కూల్ టాయిలెట్స్, కిచెన్ షెడ్ లు మరియు మిగిలిన అన్ని రకాల మెటీరియల్ పనులన్నీ మార్చి మొదటి వారం లోపల పూర్తి చేయాలని కార్యదర్శులకు ఈ జె సిబ్బందికి సూచించారు అదేవిధంగా గ్రామంలో నర్సరీలు సరిగా నిర్వహించాలని, ప్రతి గ్రామంలో పనిచేసే లేబర్ సంఖ్య కనీసం 50 కి పైగా పెంచాలని సర్పంచుల సహకారంతో ఆయా గ్రామపంచాయతీలో అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించాలని త్వరతగతిన పూర్తి చేయడం కోసం కృషి చేయాలని సూచించారుఈ సంబంధించి వివిధ సమస్యలపై సర్పంచులకు మరియు సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో ఎంపీ ఓ మహేష్ ,ఏపీవో సత్యప్రసాద్, ఏపీఎం బ్రహ్మయ్య, ఆయాగ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఈజిఎస్ సిబ్బంది మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



## సోషల్ టాలెంట్ టెస్ట్‌లో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన దూడపాక అక్షర



పెద్దపల్లి,ఫిబ్రవరి03(మనం న్యూస్):పెద్దపల్లి జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సోమవారం నిర్వహించిన సోషల్ టాలెంట్ టెస్ట్లో పెద్దపల్లి జిల్లా,మంథని మండలం, ఆరెంద హై స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న దూడపాక అక్షర జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించి ప్రతిభను చాటింది. జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన అక్షరను ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ కు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆరెంద హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఈదులపల్లి నరసింహా రావు అక్షరను అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీలకు అక్షరను సిద్ధం చేస్తున్నామని సోషల్ టీచర్ బెజ్జల శ్రీలత తెలిపారు.అలాగే ప్రథమ స్థానం సాధించిన అక్షరను ఉపాధ్యాయులు సువార్త,మమత, గియాశుద్దిన్,పద్మజ, శ్రీవాణి,శ్రీలత, సహేందర్,అమన్ అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.అక్షర రాష్ట్ర స్థాయిలో కూడా ఉత్తమ ఫలితం సాధించాలని వారు ఆకాంక్షించారు.

# మంథని మాజీ ఎమ్మెల్యే రామ్‌రెడ్డి మృతి



మంథని,ఫిబ్రవరి03(మనం న్యూస్) మంథని మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రాంరెడ్డి 80 అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం ఉదయం తెల్లవారుజామున హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో తుది శ్వాస విడిచారు. అనారోగ్యం కారణంగా గత నెల రోజులుగా ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటూ మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే రామ్ రెడ్డి స్వస్థలం పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి.రాశీరెడ్డి గతంలో ఖమ్మంపల్లి సర్పంచ్ గా,ముత్తారం ఎంపీపీగా, గ్రామస్థాయి నుంచి అంచలంచలుగా రాజకీయంగా ఎదిగారు.1994లో టిడిపి నుంచి రాంరెడ్డి మొదటిసారిగా మంథని నియోజకవర్గ టిడిపిఎమ్మెల్యేగా1999వరకుపనిచేశారు. ప్రజా సమస్యలను తనవిగా భావించి పనిచేశారు. రైతుల కష్టాలు, గ్రామీణ అభివృద్ధి అంశాలపై ఆయన చూపిన చిత్తశుద్ధి ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసింది. రామన్నగా,రామ్ రెడ్డి గా పేరు తెచ్చుకున్న రాంరెడ్డి రైతు పక్షపాతిగా ప్రజల మనిషిగా ఆయన సంపాదించిన గౌరవం అపారమైనది.

రామ్ రెడ్డికి ఇద్దరు కుమారులు, భార్య ఉన్నారు.పెద్ద కుమారుడు విదేశాల్లో ఉద్యోగం వదిలి రాజకీయాల్లోకి వచ్చి వివిధ పార్టీల హోదాల్లో పనిచేశారు.రెండో కుమారుడు ఉద్యోగరీత్యా విదేశాల్లో స్థిరపడ్డారు.ప్రస్తుతం రామ్ రెడ్డి కుమారుడు సునీల్ రెడ్డి బిజెపి పార్టీలోపనిచేస్తున్నారు.ఆయన మృతి పట్ల కుటుంబ సభ్యులతో పాటు ఆయన అభిమానులు, స్నేహితులు,మిత్రులు, స్థానిక ప్రజలు, పలువురు శోకసముద్రంలో మునిగిపోయారు. రామ్ రెడ్డిని మంత్రి నియోజకవర్గంలో మాస్ మహారాజుగా అభిమానులు పిలుస్తుంటారు. మంచితనానికి మారుపేరుగా నిలిచిన రామ్ రెడ్డి ఇకలేరన్న నిజం మంథని ప్రజలకు తీరని లోటుగా మారింది.

**మాజీ ఎమ్మెల్యే మృతిపట్ల మంత్రి శ్రీధర్‌బాబు సంతాపం**

మంథని,ఫిబ్రవరి03(మనం న్యూస్) మంథని మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రాశీరెడ్డి మృతి పట్ల రాష్ట్రఐటీ,పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల.శ్రీధర్ బాబు సంతాపం ప్రకటించారు. సర్పంచిగా ఎంపీపీగా శాసనసభ్యులుగా ఆయన మంత్రి నియోజక వర్గానికి ఎనలేని చేసిన ప్రజాసేవను ఈ సందర్భంగా శ్రీధర్ బాబు స్మరించుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సాన-ుభూతిని వ్యక్తం చేశారు.

# దూడలకు నట్టల నివారణ మందు పంపిణీ





ఓదెల ఫిబ్రవరి 3,(మనం న్యూస్) పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం పిట్టల ఎల్లయ్య పల్లి గ్రామంలో మంగళవారం సర్పంచ్ పిట్టల రవికుమార్ ఆధ్వర్యంలో ఎన్ ఎస్ ఎస్ క్యాంప్ నిర్వహించారు.ఈ సందర్భంగా 40 పశువులకు చూడి పరీక్షలు,దూడలకు నట్టల నివారణ మందులు,మినరల్ మిక్చర్ ప్యాకెట్లు ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పిట్టల రవికుమార్,పాలకవర్గ సభ్యులు పిట్టల గట్టయ్య,కందుల రమేష్,బండి కుమార్, డాక్టర్ లు అరుణ,సుమన్, ప్రశాంత్, మల్లేష్,జెవీవో అగ్నేష్,గోపాల మిత్ర మహేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**హరిపురం గ్రామంలో పశు వైద్య శిబిరం**

ఓదెల ఫిబ్రవరి 3,(మనం న్యూస్) భారత మాజీ ప్రధాని పీ.వీ నరసింహారావు, తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం హరిపురం గ్రామంలో ప్రత్యేక పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా శిబిరంలో పశు గర్భకోశ చికిత్స,చర్మ వ్యాధులు,నట్టల నివారణ మందుల పంపిణీ తో పాటు గాలి కుంటు వ్యాధి నివారణ మందులు,లంపి స్కిన్ వ్యాధి నివారణ చర్యలు చేపట్టారు.సుమారు 550ఆవులకు,గేదెలకు, కోళ్ళకు చికిత్స అందించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గ్యారవేని విజయ నాగరాజు యాదవ్, డాక్టర్ జె. రాధ కృష్ణా రావు((ప్రొఫెసర్ –, డిపార్ట్మెంట్ ఆఫ్ వెటర్నరీ సర్జరీ,రేడియాలజీ విభాగం), డాక్టర్ రాజశ్రీ,, డాక్టర్ స్వాతి, పశువైద్య విద్యార్థులు 13 మంది,వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ ఆర్.సునీత,కొలనూరు స్టాఫ్ మల్లికార్జున్,వీ ఏ గోపాల మిత్ర గోపతి ప్రవీణ్,వార్డు సభ్యులు ఆసరి మహేందర్, మాకోటి కుమార్,ముప్పు రాకేష్,పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్కసారలమ్మ జాతర హుండీ ఆదాయం 15 లక్షల పైచిలుకు రూపాయలు



శంకరపట్నం ఫిబ్రవరి 3 (మనం న్యూస్) శంకరపట్నం మండలం కేశవపట్నం లో జరిగిన శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతర హుండీ ఆదాయాన్ని మంగళవారం తహశీల్దార్ సురేఖ, ఎంపీడీవో కృష్ణ ప్రసాద్, సర్పంచ్ గోదారి రాజేంద్రప్రసాద్, కార్య నిర్వహణ అధికారి మారుతిరావు, శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ అధ్యక్షుడు గుర్రం స్వామి, ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు మధ్య బహిరంగంగా లెక్కించారు. హుండీ ఆదాయం, వేలం, ప్రత్యేక దర్శనం, కేశఖండన, మొక్కుబడులతో ఆదాయం 15 లక్షల పైచిలుకు రూపాయలు వచ్చినట్లు కార్యనిర్వాహణ అధికారి మారుతిరావు తెలిపారు.

## మల్లేపల్లిలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రజాబాట




మంథని,ఫిబ్రవరి03(మనం న్యూస్)మంథని మండలం మల్లేపల్లి గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను క్షేత్ర స్థాయిలోపరిష్కారించే దిశగా విద్యుత్ అధికారులు మల్లేపల్లి గ్రామ సర్పంచ్ లక్కాకుల సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రజాబాట కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. విద్యుత్ లైన్ లకు అడ్డంగా ఉన్న చెట్లను విద్యుత్ సిబ్బంది నరికి వేశారు.కొత్త విద్యుత్ స్తంభాలు వేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు.ఈకార్యక్రమంలో విద్యుత్ అధికారులు జేవో ఆంజనేయులు,సబ్ ఇంజనీర్ కార్తీక్,లైన్ ఇన్స్పెక్టర్ డికె.లక్ష్మణ్,లైన్ మెన్ రెవెల్లి శ్రీనివాస్,అసిస్టెంట్ లైన్ మెన్ కుమార స్వామి, సాయి,రాజయ్య,గ్రామ పంచాయతీ పాలకవర్గం,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించడం అభినందనీయం



జమ్మికుంట, ఫిబ్రవరి 3 (మనం న్యూస్): రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి, వారిని చదువుపై మరింత శ్రద్ధ పెట్టేలా ప్రోత్సహించి, వారి లక్ష్యాలను సాధించే దిశగా మార్గనిర్దేశం చేసే ఒక గొప్ప కార్యక్రమాన్ని శ్రీ రామ్ లైఫ్ ఇన్సురెన్స్ ఆధ్వర్యంలో చేపట్టడం అభినందనీయమని సర్పంచి కొండ అర్జున్ అన్నారు. జమ్మికుంట మండలం వావిలాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు మంగళవారం విద్యార్థులారా రండి, బాగా చదవండి. విజేతలుగా నిలవండి. అనే నినాదంతోశ్రీ రామ్ లైఫ్ ఇన్సురెన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరైన సర్పంచ్ అర్జున్ మాట్లాడుతూ...తెలంగాణా రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి ఫలితాలలో రాష్ట్రవ్యాప్తంగా మొదటి స్థానం సాధించిన విద్యార్థికిరూ.5 లక్షలు,రెండవ స్థానాన్ని సాధించిన విద్యార్థికిరూ.3 లక్షలు, ప్రతి జిల్లా టాపర్ కు రూ. 2 లక్షలు, 119 నియోజకవర్గాలలో ప్రతి నియోజకవర్గ టాపర్ కు రూ.1లక్ష, 612 మండలాలలో ప్రథమ స్థానాన్ని సాధించిన ప్రతి విద్యార్థికి రూ.10 వేల చొప్పున నగదు బహుమానం శ్రీ రామ్ లైఫ్ ఇన్సురెన్స్ ఆధ్వర్యంలో అందించడం గొప్ప విషయం అని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఉపాధి పనులకు ప్రతి ఒక్కరు రావాలి



బెల్లంపల్లి, ఫిబ్రవరి 3, (మనం న్యూస్) : ఉపాధి ప్రతి ఒక్కరు రావాలని వీడియో కుమారస్వామి అన్నారు. మంగళవారం మండలంలోని కన్నెపల్లి గ్రామపంచాయతీలో ఇంటింటికి తిరుగుతూ లేబర్ మొబిలేషన్ పై, ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆలం లక్ష్మణ్, ఉపసర్పంచ్ ఆత్రం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీల బీఫాంలో అందజేత

**-కాంగ్రెస్ పార్టీలో బీఫాంలో రాలేదంటూ మండిపాటు**

**-టిఆర్ఎస్ పార్టీలో కూడా రెండు వార్డులో అదే తంతు**

**-అధికార పార్టీలో అసమ్మతి సెగలు**



బెల్లంపల్లి, ఫిబ్రవరి 3, (మనం న్యూస్):బెల్లంపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్, టిఆర్ఎస్, బిజెపి పార్టీల అభ్యర్థులకు బీఫాం లను వారి పార్టీ నాయకులు అందజేశారు.

### కాంగ్రెస్ అభ్యర్థులు వీరే...

1 వార్డ్ అభ్యర్థిగా మాదరి లక్ష్మి. 2 వార్డు అభ్యర్థి గోమాస ప్రవీణ్ కుమార్. 3 వార్డు అభ్యర్థిగా పోరండ్ల సత్యవతి. 4 వార్డ్ అభ్యర్థిగా పంగా శాంత. 5 వార్డు అభ్యర్థిగా పారేపల్లి పరమేష్. 6 వార్డ్ అభ్యర్థిగా దుబాసి వెంకటస్వామి. 7 వార్డు అభ్యర్థిగా దావా స్వాతి. 8 వారు అభ్యర్థిగా ఎండి నిజామ-ుద్దీన్. 9 వారి అభ్యర్థిగా రోడ్డ శారద. 10 వార్డు అభ్యర్థిగా డి కొండ పద్మ. 11 వార్డు అభ్యర్థిగా గాలి సుమలత. 12 వార్డ్ అభ్యర్థిగా జరుపుల లక్ష్మి. 13 వార్డ్ అభ్యర్థిగా బండి ఉమా. 14 వార్డు అభ్యర్థిగా ముక్కెర సోమశేఖర్. 15 వార్డ్ అభ్యర్థిగా చింతల వసంత. 16 వార్డు అభ్యర్థిగా రేగుంట రమాదేవి. 17 వార్డు అభ్యర్థిగా రాగం శెట్టి సత్యనారాయణ. 18 వార్డు అభ్యర్థిగా తస్లీమా సుల్తానా. 19 వార్డు అభ్యర్థిగా కాంపల్లి దయామని. 20 వార్డు అభ్యర్థిగా మత్తమారి సరస్వతి 21 వార్డు అభ్యర్థిగా ఎలుక ఆకాష్. 22 వార్డ్ అభ్యర్థిగా ఆకుల లలిత. 23 వార్డ్ అభ్యర్థిగా జంగం కల్పన. 24 వార్డు అభ్యర్థిగా దామెర విజయ లత. 25 వార్డు అభ్యర్థిగా కంకటి ప్రణీత. 26 వార్డు అభ్యర్థిగా ఇప్ప కుమారస్వామి. 27 వారి అభ్యర్థిగా భేటి శ్రావణ్ కుమార్. 28 వార్డు అభ్యర్థిగా చిప్ప అర్చన. 29 వార్డ్ అభ్యర్థిగా మేడి పున్నమి చంద్. 30 వార్డు అభ్యర్థిగా గెల్లి విజయలక్ష్మి. 31 వార్డ్ అభ్యర్థిగా గెల్లి సంధ్య. 32 వార్డు అభ్యర్థిగా నీలి హారిక. 33 వార్డు అభ్యర్థిగా బండి రజిత. 34 వార్డ్ అభ్యర్థిగా గంధం కవిత.

### 34 వార్డులలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు.

1 వార్డ్ అభ్యర్థిగా కొయ్యడ ప్రసన్న. 2 వార్డు అభ్యర్థి సబ్బని అరుణ్. 3 వార్డు అభ్యర్థిగా లక్కాకుల సౌజన్య. 4 వార్డ్ అభ్యర్థిగా ఈట కమల. 5 వార్డు అభ్యర్థిగా గోగర్ల స్వప్న .6 వార్డ్ అభ్యర్థిగా చల్ల కృష్ణవేణి. 7 వార్డు అభ్యర్థిగా ఆరే వరలక్ష్మి. 8 వారు అభ్యర్థిగా అబ్దుల్ నయీమ్. 9 వారి అభ్యర్థిగా కాంపల్లి రాజం .10 వార్డు అభ్యర్థిగా తోడే మల్లమ్మ. 11 వార్డు అభ్యర్థిగా పి సంధ్యా రజిని. 12 వార్డ్ అభ్యర్థిగా తిరుమల వాసు. 13 వార్డ్ అభ్యర్థిగా దొంగల రాజకుమార్. 14 వార్డు అభ్యర్థిగా ఆశాది మధు కర్. 15 వార్డ్ అభ్యర్థిగా రామగిరి మాధవి. 16 వార్డు అభ్యర్థిగా కత్తి శ్రీనివాస్. 17 వార్డు అభ్యర్థిగా రాపల్లి విజయ్ కుమార్. 18 వార్డు అభ్యర్థిగా బత్తుల అనిత. 19 వార్డు అభ్యర్థిగా షేక్ షమీం. 20 వార్డు అభ్యర్థిగా తాండ్ర స్రవంతి. 21 వార్డు అభ్యర్థిగా రాజనాల రమేష్. 22 వార్డ్ అభ్యర్థిగా ఆడూరి ప్రవళిక. 23 వార్డ్ అభ్యర్థిగా మాదు సూల శృతి. 24 వార్డు అభ్యర్థిగా కొత్తూరు వరలక్ష్మి. 25 వార్డు అభ్యర్థిగా డి స్వరూప. 26 వార్డు అభ్యర్థిగా రేణికుంట్ల సరిత. 27 వారి అభ్యర్థిగా బైరం రాజేందర్. 28 వార్డు అభ్యర్థిగా గడ్డల ధర్మేందర్. 29 వార్డ్ అభ్యర్థిగా రాజులాల్ యాదవ్. 30 వార్డు అభ్యర్థిగా ఎండి జరీనా. 31 వార్డ్ అభ్యర్థిగా బండారి స్రవంతి. 32 వార్డు అభ్యర్థిగా దేవ రజిత. 33 వార్డు అభ్యర్థిగా మోతే స్రవంతి. 34 వార్డ్ అభ్యర్థిగా గోలి సదానంద్.

### బిజెపి 34 వార్డులలో 20 మంది అభ్యర్థులను ప్రకటించింది.

2 వార్డు లో పట్టి వెంకటకృష్ణ. 4 వార్డులో ఎనగందుల మౌనిక. 5 వార్డులో సముద్రాల సుధాకర్., 6 వార్డులో ఉప్పు లక్ష్మి. 8 వార్డులో గోలి శ్రీనివాస్. 9 వార్డులో బగ్ మోహన్. 10 వార్డులో సుక్క సరిత. 11 వార్డులో గుర్రం శ్రావణి. 12 వార్డులో బుఖ్య రాజు. 14 వార్డులో కల్లేపల్లి నవీన్. 16 వార్డులో కోయిల్ కర్ గోవర్ధన్. 18 వార్డులో రచ్చ స్వప్న. 20 వార్డులో ధారా రాజేష్. 23 వార్డులో నిట్ట అరుణ సుందరి. 26 వార్డులో ఇప్ప స్వామి. 27 వార్డులో గంగారపు రమేష్. 28 వార్డులో గాండ్ల మహేష్. 29 వార్డులో కోడి రమేష్. 30 వార్డులో ఏర్రోజు స్రవంతి 34 వార్డులో కొక్కుల రామ్మూర్తి.

వీరికి కాంగ్రెస్, ఎఆర్ఎస్, బిజెపి బీఫాంలో ఇవ్వడం జరిగింది. బెల్లంపల్లి మున్సిపాలిటీలో 34 వార్డులలో కాంగ్రెస్, బిఆర్ఎస్ 34 వార్డుల్లో పోటీ చేయగా బిజెపి పార్టీ 20 వార్డులలో పోటీలో ఉంది.

### కాంగ్రెస్ పార్టీలో అసమ్మతి సెగలు

ఎమ్మెల్యే ఎలక్షన్ల కంటే ముందు టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరి, ఎమ్మెల్యే గెలుపు కోసం పనిచేసిన అప్పటి 3 వార్డు కౌన్సిలర్ పత్తిపాక రేణుక, 19 వార్డ్ కౌన్సిలర్ కొమ్ముల సురేష్, 9 వార్డ్ కౌన్సిలర్ రాము నాయక్, 1 వార్డ్ కౌన్సిలర్ సూరం సంగీత, 6 వార్డ్ కౌన్సిలర్ మధు, గెలుపులో పనిచేసిన కూడా టికెట్ ఆశించిన మాజీ కౌన్సిలర్లకు బీఫామ్ ఇవ్వకపోవడం, ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్న వారికి బీఫామ్ రాకపోవడం, కొత్తగా వచ్చిన వారికి కొందరికి టికెట్లు ఇవ్వడంతో కాంగ్రెస్ పార్టీ మమ్మల్ని మోసం చేసిందంటూ నినాదాలు చేయడం. నమ్మించి మోసం చేశారని రానున్న మున్సిపల్ ఎన్నికల్లో మా సత్తా ఏంటో చూపిస్తామంటూ చెప్పడం జరుగుతుంది.

# వేములవాడ మున్సిపల్ బరిలో 113 మంది అభ్యర్థులు

## 37 నామినేషన్ల ఉపసంహరణ

వేములవాడ, ఫిబ్రవరి 3(మనం న్యూస్):మున్సిపల్ సాధారణ ఎన్నికలు 2026 నేపథ్యంలో వేములవాడ పురపాలక సంఘంలో ఎన్నికల ప్రక్రియ కీలక దశకు చేరుకుంది. మంగళవారంతో నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడంతో, ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థులపై స్పష్టత వచ్చింది. వేములవాడ పట్టణంలోని మొత్తం 28 వార్డులకు గాను తొలుత 150 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. అయితే, ఉపసంహరణ గడువు ముగిసే సమయానికి వివిధ కారణాలతో 37 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను వెనక్కి తీసుకున్నట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. దీంతో ప్రస్తుతం 28 వార్డుల్లో కలిపి మొత్తం 113 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను ఎన్నికల అధికారులు అధికారికంగా ఖరారు చేశారు. నామినేషన్ల ఉపసంహరణ పర్వం ముగియడంతో ఇక ప్రధాన పార్టీల మధ్య ప్రచార పర్వం ఊపందుకోనుంది.

వార్డుల్లో గెలుపే లక్ష్యంగా అభ్యర్థులు తమ వ్యూహాలకు పదును పెడుతున్నారు. ఫిబ్రవరి 11న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో, అభ్యర్థుల తుది జాబితా వెలువడడంతో పట్టణంలో ఎన్నికల వాతావరణం మరింత వేడెక్కింది.

# మంథని మున్సిపల్‌లో వివిధ వార్డుల అభ్యర్థులు వీరే..

**-అభ్యర్థులకు బి-ఫారాలు అందజేసిన పార్టీ అధిష్టానం**

**-నేటి నుండి జోరందుకోనున్న పార్టీ ప్రచారాలు**

మంథని, ఫిబ్రవరి 03(మనం న్యూస్) మంథని మున్సిపల్ ఎన్నికల్లో వివిధ వార్డులలో పోటీ చేస్తున్న అభ్యర్థులను కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, ఆయా పార్టీల అధిష్టానం అభ్యర్థులను ప్రకటించి బి-ఫారంలను అందజేసింది. మంగళవారం ఉపసంహరణ చివరి రోజు కావడంతో ఆయా పార్టీల అభ్యర్థులు బీఫారంలను మున్సిపల్ కార్యాలయంలో అందజేశారు. పలువురు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసే అభ్యర్థులకు మంత్రి శ్రీధర్ బాబు బి-పారాలను అందజేశారు. వీరే 1వ వార్డు-కుర్రు లింగయ్య, 2వ వార్డు- నూకల కమల్, 3వ వార్డు-శ్రీపతి బానయ్య. 4వ వార్డు-ఎరుకల స్రవంతి, 5వవార్డు-ముస్కుల సహేందర్ రెడ్డి, 6వ వార్డు-పోలు రజిత, 7వ వార్డు-జంబోజు సమ్మయ్య, 8వవార్డు-లైసెట్టి రజిత, 9వ వార్డు-మారుపాక నిహారిక, 10వవార్డు-పెంటరి రాజు, 11వ వార్డు-వొడ్నాలశ్రీనివాస్, 12వ వార్డు-వేముల విజయలక్ష్మి. 13వవార్డు-ఎల్లంకివంశీ,

### మంథని బీఆరెస్ అభ్యర్థులు వీరే..

మంథని మున్సిపాలిటీ బీఆరెస్ కౌన్సిలర్ అభ్యర్థులను మంథని బీఆరెస్ నియోజకవర్గ ఇంచార్జ్ పుట్ట మధూకర్ మంగళవారం ప్రకటించారు. బీఆరెస్ శ్రేణులు కలిసికట్టుగా పనిచేసి 13 మంది అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి మున్సిపాలిటీని కైవసం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అభ్యర్థుల వివరాలు: 1వ వార్డు-గంధం ఆంజనేయులు, 2వ వార్డు-ఆరెపల్లి కుమార్, 3వ వార్డు-మాచీడిరాజుగౌడ్, 4వ వార్డు-బడికల లావణ్య శ్రీనివాస్, 5వ వార్డు-అంబటి నర్సింగ్, 6వ వార్డు-కాయితీ జ్యోతి సమ్మయ్య, 7వ వార్డు- మంథనిసంధ్య- హరీష్, 8వ వార్డు-కొత్త పద్మ, 9వ వార్డు-దాసరి పుష్పమల్లేష్, 10వ వార్డు-బండారి సమ్మయ్య, 11వ వార్డు -పుప్పాల తిరుపతి 12వ వార్డు-పూదరి లావణ్య సాగర్, 13వ వార్డు-మంథని విజయ్ కుమార్,

### బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థులు వీరే

1, వార్డ్ కేతిరి విజయ, 2, వార్డ్ దాసరి శ్రావణ్, 3, వార్డ్ చిలువేరి సతీష్, 4, వార్డ్ దూడపాక రోజ, 5, వార్డు బోయిని నారాయణ, 6, వార్డ్ తాత మధునమ్మ, 7, వార్డ్, 8, వార్డ్ ఎడ్ల మౌనిక, 9, వార్డ్ సామల లక్ష్మి, 10, వార్డ్ సామల అశోక్, 11, వార్డ్ రాపర్తి సంతోష్, 12, వార్డ్ శ్రీరామోజు సుజాత, 13, వార్డ్ గట్టు రాధాకిషన్ లు బి-ఫారాలను తీసుకొని ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు సమర్పించారు. నిన్నటితో ఉపసంహరణ ముగియడంతో నేటి నుండి మంథని మునిసిపల్ పరిధిలోని వివిధ వార్డులో ఆయా పార్టీల అభ్యర్థులు నువ్వా నేనా సై అంటూ పోటీ పడుతూ ముమ్మర ప్రచారాలు చేపట్టారు.ద

# అధికార పార్టీలో టికెట్ చిచ్చు

గోదావరిఖని, ఫిబ్రవరి 03 (మనం న్యూస్):రామగుండంలో అధికార పార్టీలో టికెట్ వివాదం కలకలం రేపుతుంది. పార్టీ అంతర్గత అసమ్మతులు బహిరంగంగా బయట పడటంతో పరిస్థితి మరింత గందరగోళంగా మారింది. వివరాల్లోకి వెళితే... రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ఎన్టీపిసిలో డివిజన్‌కు సంబంధించిన బి ఫారం కేటాయింపులో తీవ్ర గందరగోళం నెలకొంది. అధికార పార్టీకి చెందిన ఒకే డివిజన్‌కు ఇద్దరు అభ్యర్థులకు బి ఫారం కేటాయించినట్లు సమాచారం. ఈ క్రమంలో బీ ఫారం సమర్పణ సమయంలో ఇద్దరు అభ్యర్థుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల నామినేషన్ ప్రక్రియ కీలక దశలో ఉన్న సమయంలో ఇలాంటి పరిణామం చోటు చేసుకోవడం పార్టీ శ్రేణుల్లో తీవ్ర ఆందోళనకు కారణమైంది. ఎవరి వద్ద అసలైన బి ఫారం ఉందనే అంశంపై అయోమయం నెలకొనడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు రెండు వర్గాలుగా విడిపోయిన పరిస్థితి కనిపిస్తోంది. దీంతో డివిజన్ పరిధిలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. బీ ఫారం కేటాయింపులో జరిగిన తప్పిదమా, లేక ఉద్దేశపూర్వక రాజకీయ ఎత్తుగడలేనా అనే అంశంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అధికార పార్టీ అధిష్టానం నుంచి స్పష్టత రాక పోవడంతో వివాదం మరింత ముదిరే అవకాశాలు ఉన్నాయని రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి. ఇప్పటికే రామగుండం కార్పొరేషన్ ఎన్నికలు హోరాహోరీగా సాగుతున్న తరుణంలో ఈ టికెట్ చిచ్చు అధికార పార్టీకి తలనొప్పిగా మారిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మొత్తానికి రామగుండం మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అధికార పార్టీలో చోటు చేసుకున్న ఈ బీ ఫారం వివాదం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అధిష్టానం ఈ అంశాన్ని ఎలా పరిష్కరిస్తుందో, చివరకు ఆ డివిజన్‌లో ఎవరు అధికార పార్టీ అభ్యర్థిగా బరిలో నిలుస్తారోనన్న ఉత్కంఠ నెలకొంది.

## బెల్లంపల్లి మున్సిపాలిటీ ఎన్నికల బరిలో 173 మంది అభ్యర్థులు

బెల్లంపల్లి, ఫిబ్రవరి 3, (మనం న్యూస్) : మున్సిపల్ సాధారణ ఎన్నికల్లో భాగంగా బెల్లంపల్లి మున్సిపల్ టీ లోని 34 వార్డులలో 173 మంది అభ్యర్థులు బరిలో ఉన్నట్లు ఎన్నికల అధికారి, మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి మంగళవారం తెలిపారు. బిజెపి 20, బీఎస్పీ 06, కాంగ్రెస్ 34, ఎంఐఎం 02, బిఆర్ఎస్ 34, ఏఐఎస్బి 01, సిపిఐ 06, జె ఎస్ పి 01, రిజిస్టర్ పార్టీస్ 03, స్వతంత్ర అభ్యర్థులు 66 మంది మొత్తం 173 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు తెలిపారు.

## బి ఫాంలకు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



గోదావరిఖని, ఫిబ్రవరి 03 (మనం న్యూస్):రామగుండం నగర పాలక సంస్థ ఎన్నికల నేపథ్యంలో 60 డివిజన్ల కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థుల బి ఫాంలకు రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ దంపతులు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంజనాద్రి గుట్టపై శ్రీ ధనుర్బాణ రామాంజనేయ స్వామి ఆలయంతో పాటు, సప్తగిరి కాలనీలోని శివాలయంలో వేద మంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాలు నిర్వహించి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి స్వామివారి ఆశీస్సులు ఉంటాయని, అభ్యర్థులందరూ విజయం సాధించి రామగుండం నగర సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యేరాజ్ ఠాకూర్ ఆకాంక్షించారు.

## చిన్న గుడిపేట బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ పై విచారణ జరిపిన అధికారులు

భీమిని ఫిబ్రవరి మనం న్యూస్ : భీమిని మండలంలోని చిన్న గుడిపేట గ్రామంలో పోస్టల్ కార్యాలయంలో బీపీఎంగా విధులు నిర్వహిస్తున్న రామకృష్ణ పై చిన్న గుడి పేట గ్రామానికి చెందిన రికార్డింగ్ డిపాజిట్ల లో పొదుపు చేసుకున్న డబ్బులు అవకతవకలు జరిగాయని కొందరు వ్యక్తులు జిల్లా కలెక్టర్ మరియు పోస్టల్ అధికారులకు ఫిర్యాదు చేయడంతో రామకృష్ణ పై సస్పెన్షన్ వేటు వేశారు. తాజాగా మంగళవారం చిన్న గుడి పేట గ్రామంలో బెల్లంపల్లి పోస్టల్ డిపార్ట్మెంట్ ఇన్స్పెక్టర్ ఆర్ విక్రమ్, ఎం ఓ తాజుద్దీన్ విచారణ విచారణ చేపట్టారు. విచారణ కొనసాగుతుందని రికార్డింగ్ డాబా డిపాజిట్లు ఎలాంటి అవకతవకలు జరిగాయి గుర్తించి పూర్తిస్థాయి నివేదికను విచారణ అనంతరం అధికారులకు పంపిస్తామని తెలిపారు.

## మధ్యాన్న భోజన కేంద్రం తనిఖీ

జన్నారం ఫిబ్రవరి 03(మనం న్యూస్) మండలంలోని కిష్టపూర్ పాఠశాలలోని మధ్యాన్న భోజన కేంద్రాన్ని ఆడిట్ సభ్యుల బృందం మంగళవారం తనిఖీ చేయటం జరిగింది అని ఒక ప్రకటనలో తెలిపారు.భోజనాన్ని పరిశీలించి విద్యార్థులను అడిగి తెలుసుకోవడం జరిగిందని రికార్డ్స్ పరిశీలి చడం జరిగిందని పీ.ఏం.పోషణ అమలును తెలుసుకోవడం జరిగిందని తెలిపారు.ఈ తనిఖీలో ప్రధానోపాధ్యాయులు సుధాకర్ నాయక్.లక్ష్మయ్య.నాగలక్ష్మి.నీలం శేకర్ లు పాల్గొన్నారు.



# ముగిసిన బీఫాంల లొల్లి

**-మొదలైన ఎన్నికల ప్రచారం**

**-కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీల ప్రచారం**





బెల్లంపల్లి, ఫిబ్రవరి 3, (మనం న్యూస్) : మున్సిపల్ రెండవ సాధారణ ఎన్నికల్లో భాగంగా మంగళవారం బీఫారం ముగిసింది. బెల్లంపల్లి మున్సిపాలిటీలోని కాంగ్రెస్ 34, బిఆర్ఎస్ 34, బిజెపి 20 బీఫాంలో అందజేసి అభ్యర్థులను బరిలోకి దించింది. కాంగ్రెస్లో బీఫామ్ రాని చాలామంది రెబల్గా పోటీ చేస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించాలని చూస్తున్నారు. పార్టీ టికెట్ వచ్చిన అభ్యర్థులు వెంటనే ప్రచారాన్ని మొదలు చేశారు. బెల్లంపల్లి పట్నంలోని పలు వార్డులలో మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ప్రచారంలో పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా గతంలో కౌన్సిలర్లు చేసిన అభివృద్ధి చెప్పుకుంటూ కొంతమంది, వాళ్లు చేసిన అవినీతిని చెప్పుకుంటూ మరికొంతమంది ప్రచారాలు సాగిస్తున్నారు. పార్టీ గుర్తులు ముగిసిన వెంటనే ప్రచారాలు మొదలు కావడంతో రేపటినుండి మరింత జోరు పెంచే అవకాశాలు ఉన్నాయి. పార్టీలలో ప్రచారానికి రావాలి అని వారితో ఒప్పందాలు చేసుకుంటూ, కొన్ని కుల సంఘాలతో ఒప్పందాలు చేసుకుంటూ అభ్యర్థులు ప్రచారం సాగిస్తున్నారు. వార్డులలో ప్రతిరోజు ప్రచారం చేయడానికి కొంతమంది అభ్యర్థులను డబ్బుతో తీసుకురావడానికి ప్రయత్నాలు సాధిస్తున్నారు.

# కరీంనగర్‌లో బీఆర్ఎస్‌కు రెబల్స్ సెగ గంగుల ఇంటి ముందు ఆందోళన






కరీంనగర్,ఫిబ్రవరి 3(మనం న్యూస్):కరీంనగర్ బీఆర్ఎస్ పార్టీలో టిక్కెట్ల కేటాయింపు చిచ్చు రేపింది. నగరపాలక సంస్థలోని 1వ, 2వ డివిజన్ అభ్యర్థులకు పార్టీ టిక్కెట్లు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ మంగళవారం రెబల్స్ ఆందోళన చేపట్టారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నివాసాన్ని అసమ్మతి నేతలు ముట్టడించి తమ నిరసనను తెలియజేశారు. తీవ్ర ఆవేదనకు లోనైన కార్యకర్తలు, నాయకులు బీఆర్ఎస్ పార్టీ కండువాలను గంగుల ఇంటి ముందే దహనం చేశారు.2వ డివిజన్‌కు చెందిన దానరి సాగర్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో తాము కీలక పాత్ర పోషించామని, గంగుల గెలుపు కోసం అహర్నిశలు కృషి చేశామని పేర్కొన్నారు. టిక్కెట్ ఇస్తామని నమ్మించి, చివరికి ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారికి టిక్కెట్ అమ్ముకున్నారని ఆయన తీవ్రస్థాయిలో ఆరోపించారు.నేతల తీరుపై మండిపాటు: తమకు అన్యాయం జరిగిందని ఫోన్ చేసినా ఏ బీఆర్ఎస్ లీడర్ కూడా స్పందించడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.తమకు జరిగిన అన్యాయంపై బీఆర్ఎస్ అధిష్టానం స్పందించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## కాసిపేట గని పై కార్మిక సంఘాల ఆందోళన

కాసిపేట, ఫిబ్రవరి 3(మనంన్యూస్)మందమర్రి ఏరియా కాసిపేట 1వ గని పై మంగళవారం ఏఐటియూసి, ఐఎన్టీయూసి,టీబిజికేఎస్ కార్మిక సంఘాలు ఉమ్మడిగా సమస్యలపై నిరసన ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కార్మికుల రెస్ట్ హాల్, సమావేశాలు, సన్మాన కార్యక్రమాలు నిర్వహించుకోడానికి చేపట్టిన నిర్మాణ పనులను ఏరియా అధికారులు నిలిపివేశారని అన్నారు. కార్మికుల యిబ్బందులు చూసి ఇంతకు ముందు వున్నా జీయం నిధులు మంజూరు చేసి నిర్మాణ పనులకు అనుమతులు యిస్తే, బదిలీ పై వచ్చిన ప్రస్తుత జీయం, నిర్మాణం వాస్తు ప్రకారం లేదని పనులు నిలిపివేయించడం సరికాదని అన్నారు. అనంతరం నిర్మాణ పనులు కొనసాగించేలా అనుమతులు యివ్వాలని, వన్ ఏ గని పై సమస్యలు పరిష్కరించాలని, కార్మికులకు పని ముట్లు అందించాలని తదితర సమస్యలతో కూడిన వినతిపత్రం గని మేనేజర్ సతీష్ కు నాయకులు అందించారు.ఈ ఆందోళన కార్యక్రమంలో గుర్తింపు సంగం నాయకులు మీనుగు లక్ష్మీనారాయణ, దాగం మల్లేష్,రాజేందర్,కె రాములు, ప్రాతినిధ్య సంగం నాయకులు కన్నయ్య, రాజయ్య, టీబిజికేఎస్ నాయకులు బైరి శంకర్, అబ్దులుద్దీన్, ఆయా సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.



# ఈ నెల 8న నవాబుపేటలో శ్రీయాలాల మల్లికార్జున స్వామి జాతర





చిగురుమామిడి: ఫిబ్రవరి 3 (మనం న్యూస్) : మొక్కిన మొక్కులు వెంటనే తీర్చే స్వామివారిగా పేరుగాంచిన మండలంలోని నవాబుపేట గ్రామంలో ఈనెల 8న ఆదివారం శ్రీయాలాల మల్లికార్జున స్వామి జాతరను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు శ్రీ రాజరాజేశ్వర యాదవ సంఘం అధ్యక్షులు పోతరవేణి నరసయ్య యాదవ్ తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ మల్లికార్జున స్వామి జాతరను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఈనెల 7న శనివారం ఉదయం నుండి స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తామని, జోగు ఎత్తుట సాయంత్రం బండ్లు తిరుగుట తదితర కార్యక్రమాలను నిర్వహిస్తామని చెప్పారు. 8న స్వామివారి కళ్యాణం పెద్దపట్నం, అగ్నిగుండాలు, భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీటి సదుపాయం, నీడ, విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలతోపాటు, హుస్నాబాద్, కోహెడ మండలాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై శ్రీమల్లికార్జున స్వామి జాతరను విజయవంతం చేయాలని యాదవులు కోరారు. ప్రతి సంవత్సరం శ్రీయాలాల మల్లికార్జున స్వామి జాతర విజయవంతానికి సహకరిస్తున్న భక్తులకు వారు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం ఉపాధ్యక్షులు మర్రి రాజయ్య, కార్యదర్శి ఆసరా సంజీవ్, కోశాధికారి మర్రి నరేందర్, సంఘం డైరెక్టర్లు మర్రి ఐలేష్, తోట్ల తిరుమల, పోతరవేణి కనకవ్వ, సంఘం సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కేజీబీవీ హాస్టల్ ను సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని



జైపూర్ ఫిబ్రవరి 3(మనం న్యూస్ ) జైపూర్ మండల కేంద్రములోని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు కేజీబీవీ హాస్టల్ ను సందర్శించి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, డాక్టర్ ముస్తఫా తో కలిసి వ్యాక్సినేషన్ పైన టీకాలు వాటి ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా 100% శాతం గర్భవతుల నమోదు టీకాలు ఇవ్వడం వాక్సినేషన్ నిలువలను ఉంచడం వ్యాక్సిన్ తగు టెంపరేచర్ లో, నిలువ చేయడము వ్యాక్సిన్ క్యారియర్ను తీసుకు వెళ్లేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు ఐఎల్ఆర్ డీప్రిజిల ఉపయోగము తీసుకునే పిల్లల వివరాలు యూవిన్ పోర్టల్ లో అప్లోడ్ చేయడము జాతీయ కార్యక్రమాలు వాటి ప్రాముఖ్యతను, టార్గెట్లను సమీక్ష చేయడం జరిగింది. అదేవిధంగా కేజీబీవీ పాఠశాలను సందర్శించి పనిబా ప్రిన్సిపల్ తో, కలిసి పిల్లలకు ఆరోగ్య అవగాహన కలిపించడం జరిగింది. ముఖ్యంగా ఆశ్రమ పాఠశాలలో, కేజీబీవీలో, ఆడపిల్లలు రక్తహీనత పడకుండా ప్రభుత్వం అందించే పౌష్టికారాన్ని, సక్రమంగా తీసుకోవాలని ఆర్ బి ఎస్ కే వైద్యులు, వైద్య సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన ఆశా కార్యకర్తలు సందర్శించాలని ఆదేశించారు. అదేవిధంగా జాగ్రత్తలు తీసుకోవాలని, చేతులను శుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడము అదేవిధంగా మరుగుదొడ్డిని ఉపయోగించిన తర్వాత ఆహార పదార్థాలు తీసుకునేటప్పుడు సబ్బుతో, శుభ్రం చేసుకోవాలని, అదేవిధంగా దోమలు కుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పాఠశాలలో పరిశుభ్రత వాతావరణం, చుట్టుపక్కల ఆహార పదార్థాలను, పడవేయరాదని శుభ్రంగా ఉంచుకోవాలని, రక్తహీనత పడకుండా వైద్యులు సూచించిన మందులు వాడాలని మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా లాంటి జ్వరాలు దోమలు కుట్టడం ద్వారా సోకుతున్నందున దోమలు కుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. వంట చేసే ప్రాంతంలో శుభ్రంగా ఆహార పదార్థాలను, నిలువలను సక్రమంగా ఉంచుకోవాలి. ముఖ్యంగా కోడిగుడ్లు ఇతర మాంస ఆహార పదార్థాలు వండేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, త్రాగే నీటిని మాత్రమే వంట కోసం ఉపయోగించాలి. వంట సామాగ్రిని శుభ్రంగా ఉంచే విధంగా చర్యలు చేపట్టాలి. వంటలు చేసేవారు. శుభ్రంగా ఉంటే ఎలాంటి వ్యాధులు ప్రబలకుండా ఉంటుంది. కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించినారు అదేవిధంగా జిల్లాలో ఈ అవగాహన కార్యక్రమాలను, చేపట్టాలని బుక్క వెంకటేశ్వర్ జిల్లా మాస్ మీడియా అధికారికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో, డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ ముస్తఫా వైద్యులు, వైద్య సిబ్బంది ఆరోగ్య కార్యకర్తలు, ఉపాధ్యాయులు, జైపూర్ కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ పనిబా, సూపర్వైజర్లు కమ్యూనిటీ హెల్త్ అధికారి రాజారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ఓదెల ఫిబ్రవరి 3,(మనం న్యూస్)పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కొలనూరు గ్రామానికి చెందిన సాతూరి సందీప్ వయస్సు 31 సం"రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఏయుస్మాల్ ఫైనాన్స్ బ్యాంకులో పనిచేస్తున్నాడు. ఉద్యోగరీత్యా ప్రతిరోజు ఉదయం తన ద్విచక్ర వాహనంపై పెద్దపల్లి కి వెళ్లి తిరిగి సాయంత్రం కొలనూరు కి వచ్చేవాడు. రోజు వారిలో భాగంగా ఫిబ్రవరి 2 ఉదయం 8 గంటల ప్రాంతంలో పెద్దపల్లికి డ్యూటీ కి వెళ్ళి తిరిగి రాత్రి 7 గంటల ప్రాంతంలో ఫిర్యాదు దారుడు ఫోన్ చేయగా ఇంటికి వస్తున్నానని చెప్పాడు. కానీ రాత్రి 10 గంటల వరకు ఇంటికి రాకపోయేసరికి ఫిర్యాదిదారుడు ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఫోన్ ఎత్తలేదు. ఫిబ్రవరి 3 ఉదయం 5:00 సమయంలో పాకాల సత్యనారాయణరెడ్డి, సాతురి రవి ఫిర్యాదు దారునికి ఫోన్ చేసి కొలనూరు శివారులోని ములసాల, ఉప్పరపల్లి సర్కిల్ రోడ్డుకి దగ్గరలో గల జంగా ఇంద్రారెడ్డి పొలం వద్ద మృతుడు వాహనంతో సహా రోడ్డుపై నుంచి కింది వైపుకు వెళ్లి పడిపోగా రక్త గాయాలు అయ్యి చనిపోయాడని చెప్పగా వెళ్లి చూసేసరికి చనిపోయి ఉన్నాడు. మృతుని తండ్రి సాతురి మొండయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పొత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేష్ తెలిపారు.

# ఓదెల మల్లికార్జున స్వామిని దర్శించుకున్న నవ్వుల రారాజు ఆర్ఎస్ నంద



చిగురుమామిడి, ఫిబ్రవరి 3 (మన న్యూస్) : చిగురుమామిడి మండలంలోని ఉల్లంపల్లి, బొమ్మనపల్లి గ్రామ శివారులో వెలసిన ప్రసిద్ధ ఓదెల మల్లికార్జున స్వామిని ప్రముఖ హాస్య నటుడు, నవ్వుల రారాజుగా పేరుగాంచిన ఆర్ఎస్ నంద మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్, ధర్మకర్తలు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానించారు. స్వామి దర్శనానంతరం ఆర్ఎస్ నంద మాట్లాడుతూ, "ఓదెల మల్లికార్జున స్వామి నా ఇష్టదైవం. స్వామిని కొలిచిన వెంటనే కొంగు బంగారంగా కోరిన వరాలను ప్రసాదించే దేవుడిగా నేను విశ్వసిస్తున్నాను. మల్లికార్జున స్వామిని దర్శించుకోవడం నా జన్మ సుకృతంఅయింది అని అన్నారు అలాగేరాష్ట్ర ప్రజలందరూ పాడిపంటలతో, సమృద్ధిగా ఉండాలని, సమయానికి వర్షాలు కురిసి రైతులు సుఖసంతోషాలతో జీవించాలని స్వామిని మనసారా ప్రార్థించినట్లు తెలిపారు. ఓదెల మల్లికార్జున స్వామి కృపతో రాష్ట్రానికి, శుభ కార్యక్రమాలు జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్, ధర్మకర్తలు, కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆర్ఎస్ నంద దర్శనంతో ఆలయ ప్రాంగణం భక్తి వాతావరణంతో పులకరించిపోయింది.

# రైతులకు ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన

వేమనపల్లి, ఫిబ్రవరి 3, (మనం న్యూస్) : వేమనపల్లి మండల కేంద్రంలో మంగళవారం రైతులకు ఆయిల్ ఫామ్ సాగుపై, జాతీయ సహజ వ్యవసాయ మిషన్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు వేప నూనె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయిల్ ఫామ్ పంట సాగు విధానం, ప్రభుత్వపు ప్రోత్సాహకాలు అవలంబించడం వల్ల కలిగే ప్రయోజనాలపై వివరించారు. రైతులకు పంపిణీ చేసిన రేప నూనె సహజ పురుగు మందుగా ఉపయోగించవచ్చని, ఇది పంటలపై పురుగులు, చీడ పీడలను నియంత్రించడంలో ఎంతో ఉపయోగపడుతుంది తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వీరన్న, ఏ ఈ ఓ సుల్తానా, గ్రామ సర్పంచ్ ఉప్పులకు సాయి కృష్ణ, మాజీ సర్పంచ్ తోకల రామచంద్రం రైతులు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు సమస్య పరిష్కరించండి ఈఈని కోరిన సర్పంచ్



బోయిన్ పల్లి, పిబ్రవరి 3(మనం న్యూస్):విలాసాగర్ నుండి కోదురుపాక వెళ్లే రోడ్డు ను బాగుచేయాలనీ కోరుతూ విలాసాగర్ సర్పంచ్ ఏనుగు ల కనుకయ్య సోమవారం నాడు ఈ ఈ ని కలసి విజ్ఞప్తి చేశారు.విలాసాగర్ గ్రామ అభివృద్ధికి సంబంధించిన విలాసాగర్ నుండి కొదురుపాక వెళ్ళే రోడ్డు గత కొన్నేళ్లుగా పూర్తిగా గుంతల మాయమైనది. దీంతో కోదురుపాక నుండి విలాసాగర్, గర్శకుర్తి గ్రామాలకు వెళ్లే ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డు విషయం లో గత పాలకులు ఏమాత్రం చొరవ చూపలేదు దీంతో తారు రోడ్డే కనపడకుండా గుంతలు పడ్డాయి అయితే రోడ్డు వేసేందుకు సర్పంచ్ కనుకయ్య ఈఈ దృష్టికి తీసుకువెళ్లారు. పలు సమస్యపై స్పందించిన ఈఈ పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు వారితో పాటు గవర్నమెంట్ ఉద్యోగస్తులు ఏనుగుల ఆశాలు పాల్గొన్నారు

# నడి రోడ్డుపై బర్త్ డే పార్టీ..తల్వార్‌తో హంగామా..యువకులపై దాడి.. యువకుల అరెస్టు



కరీంనగర్, పిబ్రవరి 3(మనం న్యూస్): నడి రోడ్డుపై బర్త్ డే పార్టీ చేసుకోవడమే కాకుండా కారుపైకి ఎక్కి తల్వార్ తో కేకును కట్ చేసి హంగామా చేసిన రౌడీ బ్యాచ్ ను కరీంనగర్ రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. శాంతి భద్రతాలకు విఘాతం కల్గించే విధంగా వ్యవహరించిన బర్త్ డే పార్టీ బ్యాచ్ ఇద్దరిపై విచక్షణా రహితంగా దాడి చేసి డబ్బులు లాక్కుని మొబైల్ ఫోన్లు కూడా తీసుకున్నారని ఫిర్యాదు అందడంతో నిందితులను గుర్తించి పట్టుకోవడం జరిగింది. కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తీగలగుట్టపల్లి హనుమాన్ నగర్ లో జనవరి 31 అర్ధరాత్రి 12 గంటల సమయంలో నడి రోడ్డుపై ఓ మైనర్ కు సంబంధించిన బర్త్ డే పార్టీ జరుపుకుంటున్నారు. కారుపైకి ఎక్కి కేక్ ను తల్వార్ తో కట్ చేయడంతో పాటు బాణాసంచా కాలుస్తూ స్థానికులను భయభ్రాంతులకు గురి చేశారు. ఇదే సమయంలో రేకుర్తిలోని సమ్మక్క సారలక్క జాతరలో వేసిన టెంట్లను ఓ వాహనంలో డి యుగంధర్, చరణ్ లు అక్కడే ఉన్న టెంట్ హౌజ్ కు తీసుకుని వచ్చారు. వాహనంలోని టెంట్లను దింపుతుండగా బర్త్ డే జరుపుకుంటున్న వారిని చూడడం జరిగింది. బర్త్ డ్ బ్యాచ్ టెంట్ హౌజ్ వద్ద ఉన్న వీరిని గమనించి బూతులు తిడుతూ చరణ్ పై దాడికి పూనుకున్నారు. బూతులు తిడుతూ పిడిగిద్దులు గుద్దుతూ విచక్షణ మరిచిన వారిని నియంత్రించేందుకు ప్రయత్నించిన యుగంధర్ పై కర్రలు, బండలతో దాడి చేశారు. అంతేకాకుండా ఎన్ని తమ వద్ద ఉన్న డబ్బులు ఇవ్వాలని లేనట్టయితే చంపుతామని బెదిరించడంతో చరణ్ వద్ద ఉన్న రూ. 2 వేలు, మొబైల్ ఫోన్ వారికి అప్పగించినాడు. యుగంధర్ కూడా తన వద్ద ఉన్న మొబైల్ ఫోనును ఇవ్వడా దానిని నేలకేసి కొట్టారు. ఇదే సమయంలో అటుగా వెలుతున్న స్థానికులు బర్త్ డే బ్యాచ్ ను చెదరగొట్టి బాధితులను ఆసుపత్రికి పంపించినారు. తమ వద్ద ఉన్న రెండు మొబైల్ ఫోన్ల విలువ రూ. 40 వేల వరకు ఉంటుందని బాధితులు తెలిపారు. ఫిర్యాదు అందుకున్న తరువాత నిందితులను గుర్తించి అరెస్ట్ చేయడం జరిగిందని కరీంనగర్ రూరల్ సీఐ ఏ నిరంజన్ రెడ్డి తెలిపారు.. వీరిలో ముగ్గురు మేజర్లు వాలకుంట్ల అజయ్, ముక్కెర విఘ్నేష్, గుంజ రంజిత్ లను అరెస్ట్ చేశామని, నిందితుల్లో ఆరుగురు మైనర్లు ఉన్నారని సీఐ వివరించారు.

# ఎన్నికల డిస్ట్రిబ్యూషన్, కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్



వేములవాడ, ఫిబ్రవరి -03( మనం న్యూస్):మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేస్తున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు. అలాగే పట్టణంలోని సీఎన్ఆర్ కళామందిరంలో ఎన్నికల కౌంటింగ్ కేంద్రం కోసం చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ జయంత్ కుమార్, మున్సిపల్ మేనేజర్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# 2026లో జరిగే జనాభా గణన లో పిఎస్ హెచ్ఎం ప్రధానోపాధ్యాయులకు సూపర్వైజర్ విధులు కేటాయించాలి





మెట్ పల్లి జనవరి 3 ( మనం న్యూస్) 2026లొ జరిగే జనాభా గణనలో పి ఎస్ హెచ్ ఎం ప్రధానోపాధ్యాయులకు. సూపర్వైజర్ విధులు కేటాయించాలని కోరుతూ. సోమవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ కు, జిల్లా విద్యాధికారికి పిఎస్ హెచ్ఎం ఆధ్వర్యంలో. మెమొరండం అందించినట్లు పిఎస్ హెచ్ఎంఏ జిల్లా అధ్యక్షుడు అచ్చ విజయ భాస్కర్ తెలిపారు. ఆయన వెంట పి ఎస్ హెచ్ ఎం ఎ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మారెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ జరుపుల సుధాకర్, వైస్ ప్రెసిడెంట్ ఎం గంగాధర్, కోశాధికారి ఈర రవీందర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ కె లక్ష్మీనారాయణ, కార్యదర్శి పి రమేష్, టి జీ యూ జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు మరియు ఉపాధ్యాయులు తదితరులున్నారు.

# కాంగ్రెస్ పార్టీలో ఉండి గతంలో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసిన వారిపై రెబల్ గా పోటీ చేసిన వారికి టిక్కెట్టా?



మెట్ పల్లి జనవరి 3 ( మనం న్యూస్) పట్టణ కాంగ్రెస్ పార్టీలో పార్టీ కోసం కష్టపడ్డ వారికి గుర్తింపు లేదని. పార్టీ కోసం పనిచేయని వారికి టికెట్లు ఇవ్వడంతో నిరూపితం అయ్యిందని. కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ కి గత ముప్పై సంవత్సరాలు గా సేవ చేస్తున్నానని. పట్టణ మున్సిపల్ ఎన్నికల్లో 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశిస్తే పార్టీ కి ఎలాంటి సేవ చేయని వారికి టికెట్ ఇచ్చారన్నారు. పార్టీ కార్యకర్తగా, పార్టీ పట్టణ అధ్యక్షుడిగా కాంగ్రెస్ పార్టీ ఉనికి కాపాడుతూ. గత 10 సంవత్సరాల బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ప్రతి పక్ష హోదాలో ఉండి అప్పటి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నాలు, రాస్తారోకోలు, దీక్షలు చేశానన్నారు. ఎన్నోసార్లు అర్ధరాత్రి పూట అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ లో ఉంచారని, పార్టీ కోసం కేసులు కూడా నమోదు అయ్యాయన్నారు. పార్టీ కోసం కష్ట పడిన తనను కాదని పార్టీకి ఎలాంటి సంబంధం లేని వ్యక్తిని తీసుకువచ్చి తన స్తానంలో పార్టీ బీ ఫామ్ ఇవ్వడం అన్యాయం అన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ టికెట్ తీసుకున్న వ్యక్తి కాంగ్రెస్ పార్టీ లో ఉండి గతంలో పార్టీ అభ్యర్థుల పై రెబల్ గా పోటీ చేయడమే కాకుండా. ఇతర పార్టీ వ్యక్తికి మద్దతు తెలిపాడని ఆరోపించాడు. పార్టీ తన కష్టాన్ని, పార్టీకి చేసిన సేవను గుర్తించపోయిన తాను కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఎన్నికల నుండి తప్పుకుంటున్నానని పాషా తెలిపాడు.

## మద్యం మత్తులో పోలీస్ విధులకు ఆటంకం

భీమారం పిబ్రవరి 3(మనం న్యూస్ )మండలంలోని, పొలంపెల్లి గ్రామానికి చెందిన వడ్లకొండ. పున్నం అనే వ్యక్తి మద్యం సేవించి వాహనం నడిపీ అకారణంగా 100 నెంబర్ కి పదేపదే ఫోన్ చేసి పోలీస్ ల విధులకు ఆటంకం కలిగిస్తూ అలాగే సమయాన్ని వృధా చేస్తూ డ్రింక్ అండ్ డ్రైవ్ కేసులో, భీమారశీ పోలీస్ అరెస్ట్ చేసి చెన్నూరు కోర్టులో హాజరు పరచగా మేజిస్ట్రేట్ పర్వతపు. రవి నిందితునికి10 రోజులు జైలు శిక్ష విధించినారు.నిందితున్ని లక్షెట్టిపేట్ జైలు కి తరలించడం జరిగిందనిభీమారం ఎస్ ఐఏ.రాజేందర్ తెలిపారు.

## కరీంనగర్ వన్ టౌన్ పోలీసుల చొరవ.. బాధితురాలికి చేరిన బంగారు ఆభరణాలు, నగదు



కరీంనగర్, పిబ్రవరి 3(మనం న్యూస్):- అజాగ్రత్త వల్ల పోగొట్టుకున్న సొత్తును సీసీ కెమెరాల సాయంతో ట్రేస్ చేసి, నిజాయితీ గల ఆటో డ్రైవర్ ద్వారా బాధితురాలికి అందజేసి కరీంనగర్ వన్ టౌన్ పోలీసులు తమ ప్రత్యేకతను చాటుకున్నారు.రామడుగు మండలానికి చెందిన బొజ్జ లక్ష్మి (55) అనే మహిళ, ఇల్లందకుంట మండలం జవారిపేట గ్రామంలో తన బంధువుల ఇంట్లో జరిగే శుభకార్యానికి హాజరయ్యేందుకు కరీంనగర్ చేరుకున్నారు. ఈ క్రమంలో కరీంనగర్ బస్టాండ్ సమీపంలో ఆమె తన పర్సును పొరపాటున పోగొట్టుకున్నారు. పర్సు కనిపించకపోవడంతో కంగుతిన్న బాధితురాలు వెంటనే పోలీసులను ఆశ్రయించారు.ఫిర్యాదు అందుకున్న పోలీసులు వెంటనే రంగంలోకి దిగి బస్టాండ్ పరిసరాల్లోని సీసీ కెమెరాలను పరిశీలించారు. పర్సును ఒక ఆటో డ్రైవర్ తీసుకున్నట్లు గుర్తించిన పోలీసులు, విచారణలో అతను భగత్ నగర్ కు చెందిన కోలపూరి జగన్ గా గుర్తించి అతనిని సంప్రదించారు.పోలీసులు సంప్రదించగానే జగన్ స్పందిస్తూ తనకు పర్సు దొరికిన మాట వాస్తవమేనని అంగీకరించారు. అందులో ఉన్న తులంన్నర బంగారు రింగుమూడు బంగారు గుండ్లు750 రూపాయల నగదును భద్రంగా పోలీసులకు అప్పగించారు.మంగళవారం వన్ టౌన్ ఎస్సై రాజన్న ఆధ్వర్యంలో బస్టాండ్ అవుట్ పోస్ట్ వద్ద బాధితురాలు బొజ్జ లక్ష్మికి సదరు సొత్తును అందజేశారు. పోగొట్టుకున్న నగలు తిరిగి దక్కడంతో బాధితురాలు పోలీసులకు, ఆటో డ్రైవర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ జగన్ నిజాయితీని ఎస్సై రాజన్న ప్రత్యేకంగా అభినందించారు.

## పిల్లలకు బాలామృతం, ఎగ్స్ పంపిణీ

బోయిన్ పల్లి, పిబ్రవరి 3(మనం న్యూస్):- బోయిన్ పల్లి మండలం లోనివిలాసాగర్ గ్రామ సర్పంచ్ ఏనుగుల కనకయ్య, ఉప సర్పంచ్ పొత్తూరి శైలజ లు మంగళవారం 3వ, అంగన్వాడి సెంటర్లో ఒకటి నుండి మూడు సంవత్సరాల పిల్లలకు బాలామృతం, ఎగ్స్ పంపిణీ చేసారు. విలాసాగర్ సర్పంచ్ ఏనుగుల కనకయ్య కార్యక్రమాన్ని ఉద్దేశించి పిల్లలకు పిల్లల తల్లులకు బాలామృతం పై వారి సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ దొబ్బల లక్ష్మి, ఆయమ్మ దుమాల అనిత, పిల్లల తల్లులు పాల్గొన్నారు.



## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల పోస్టర్ విడుదల

**-ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజల అందరిపై ఉండాలి**

**-పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు**



ఓదెల ఫిబ్రవరి 3,(మనం న్యూస్)పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద పుణ్య క్షేత్రమైన ఓదెల శ్రీ.మల్లికార్జున స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12 న నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల పోస్టర్ ను మంగళవారం ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలో పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు తన ఇంటి ఆవరణలో కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ...ఓదెల దేవస్థానం అభివృద్ధికి పక్క ప్రణాళికతో మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తున్నట్టు తెలిపారు. తెలంగాణలోని అతిపెద్ద శైవ క్షేత్రాల్లో ఒకటైన ఓదెల బ్రహ్మోత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి తమ మొక్కులు తీర్చుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ చీకట్ల మొండయ్య,ఈవో సదయ్య,డైరెక్టర్లు జంగం కొమురయ్య,కోదాటి మనోహర్ రావు,జీలుక రవీందర్,కట్కూరి సమ్మిరెడ్డి,కొండ శ్రీనివాస్ గౌడ్,తాళ్లపల్లి శ్రీనివాస్,తీర్థాల రాజారాం, ఈరవేన రవికుమార్,ఉప్పుల శ్రావణ్ కుమార్, గంట రమేష్,సామల యమున,ప్రధాన అర్చకులు,ఎక్స్ అఫీషియో మెంబర్ ధూపం వీరభద్రయ్య,అర్చకులు అభిషేక్,జూనియర్ అసిస్టెంట్ కుమారస్వామి,భక్త బృందం హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## హస్తం గూటికి శనిగ కుంట మత్తడి పేల్చి వేత కీలక సూత్రదారి

**- నీటి మూటలైన మంత్రి మాటలు**

చెన్నూర్ పిబ్రవరి 3(మనం న్యూస్ ) చెన్నూర్ నియోజకవర్గం శనిగ కుంట మత్తడి సూత్రదారి మాజీ మున్సిపాలిటీ చైర్మన్ భర్త రాంలాల్ గిల్డా.మంగళవారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోగా చెన్నూర్ మున్సిపాలిటీలో, తీవ్ర చర్చ నియంశం అయింది.గత యేడు రామ్ లాల్ గిల్డా చెన్నూర్ శనిగ కుంట

మత్తడి పెల్చివేత కీలక సూత్రదారి కాగా ఆయన పార్టీ మారడం స్థానికంగా దుమారం లేపుతుంది. శనిగ కుంట పెల్చివేత కేసునుండి తప్పించుకోవడం, రాజకీయంగా లబ్ధిపొందడం కోసమే ఆయన పార్టీ మారినట్టు పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.చెన్నూర్ నియోజకవర్గం శాసనసభ్యులు గా గెలుపొందిన వివేక్ వెంకట స్వామి గతంలో, అక్రమాలకు, అక్రమార్కులకు,తమ పార్టీలో,తావివ్వబొమని, పేర్కొని.నేడు ముఖ్య మంత్రి, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి,రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు ఆధ్వర్యంలో, ఇతగాడిని పార్టీలోకి తీసుకోవడంపై స్థానికంగా విమర్శలు వెల్లువత్తుతున్నాయి. ఇప్పటికే శివలింగపూర్ ఆవరణలో,గలఇప్పటికే శివలింగాపూర్ ఆవరణలో గల అనుములకుంటను ఆక్రమించి పత్తి మిల్లు నిర్మించిన అక్రమార్కుడికి గత రెండేళ్లుగా మంత్రి అండగా నిలుస్తున్నారని, ఆరోపణలు ఉండగా శనిగకుంట మత్తడి పేల్చివేత మరో కీలక సూత్రధారి ఇటీవలే అధికార పార్టీ గూటికి చేరగా మున్సిపల్ ఎన్నికల వేళ రామ్ లాల్ గిల్డా కాంగ్రెస్ పార్టీలోకి చేరడంపై స్థానికులు పలు రకాలుగా చర్చించుకుంటున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో దీని ప్రభావం చూపెడుతుందని, పార్టీ కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

